క్లుప్తంగా

విరాళాల సేకరణ



మాగనూర్: కేరళ రాష్ట్రం వయనాడ్ ప్రాంతంలో ప్రకృతి భీభత్సానికి గురై కొండ చరియలు విరిగిపడి పెద్ద విపత్తు సంభవించిందని, దేశ ప్రజలందరూ స్పందించి మానవతా దృక్పథంతో బాధితులను ఆదుకోవాలని సీపీఎం జిల్లా కార్యవర్గసభ్యుడు పుంజనూరు ఆంజనేయులు అన్నారు.. సోమవారం మండలంలోని పార్టీ ఆధ్వర్యంలో విరాళాల సేకరణ చేపట్టారు. బాధితకుటుంబాలకు రూ. 7563లను సేకరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు వాకిటి వెంకటయ్య, ఆంజనేయులు, బ్యాగరి నర్సింహులు, బాలు, నయూమ్, నర్సింహులు పాల్గొన్నారు.

నారాయణపేట రూరల్: కేరళ రాష్ట్రం వయనాడ్‌లో జరిగిన విపత్తుకు గిరిజన విద్యార్థులు ఆర్థిక సాయం చేసి ఔదార్యం చాటుకున్నారు. మండలంలోని ఊటకుంటతండాకు చెందిన చిన్నారులు గ్రామంలో తిరుగుతూ సహాయనిధికి చందాను వసూలు చేశారు. చిన్నపాటి తండాలో రూ. 2086లను జమచేసి సీఎం సహాయనిధికి బ్యాంకులో జమచేశారు. సంబంధిత చెక్కును పాఠశాల ఉపాధ్యాయులు స్థానిక డీఈఓ ఎండీ అబ్దుల్‌ఘని చేతికి అందించి కేరళకు పంపించారు. కార్యక్రమంలో తపస్ జిల్లా అధ్యక్షుడు శేర్‌కృష్ణారెడ్డి, రఘువీర్, శంకర్, తార్యానాయక్ పాల్గొన్నారు.

సబ్సిడీపై రుణాలు అందించాలి

ఊట్కూర్: ఎస్సీ కార్పొరేషన్ ద్వారా యువతకు స్వయం ఉపాధికోసం సబ్సిడీపై రుణాలను అదించాలని బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబేద్కర్ డిమాండ్ చేశారు. సోమవారం బీజేపీ దళిత మోర్చా ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎస్సీ కుటుంబానికి శాశ్వత ఇంటి నిర్మాణానికి రూ. 5లక్షలు ఆర్థిక సాయం అందించాలని కోరారు. అనంతరం తహసీల్దార్ కల్యాణికి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి ఎం. విజయకుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొండన్ గోపాల్, నాయకులు కుర్వ ఆశప్ప, అశోక్, భాస్కర్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే ధ్యేయం

నారాయణపేట రూరల్ : విద్యారంగ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఎస్ఎఫ్ఐ పనిచేస్తుందని ఆ సంఘం జిల్లా కార్యదర్శి నరేష్ అన్నారు. పట్టణంలోని జీపీహెచ్ఎస్ స్కూల్‌లో సోమవారం సభ్యత్వ నమోదు చేయించారు. ఆయన మాట్లాడుతూ.. ఎస్ఎఫ్ఐలో సభ్యత్వం తీసుకోవం ఎంతో అదృష్టమని, సంఘంలో పనిచేసిన ప్రతీ ఒక్కరూ క్రమశిక్షణ అలవర్చుకుంటారని అన్నారు. భాను, వెంకటేష్, లక్ష్మణ్, గంగాధర్ పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలు అమలు చేయాలి

మరికల్: ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని కరపత్రాలను విడుదల చేశారు. ఈ మేరకు.. సీపీఐ జిల్లా నాయకులు రామాంజనేయులు మాట్లాడుతూ అర్హులైన వారందరికీ ప్రభుత్వం ఆరు గ్యారంటీలో పొందుపర్చిన పథకాలను పంపిణీ చేయాలని కోరారు. కార్యక్రమంలో రామ్మోహన్, చెన్నయ్య, రాజు, అనిల్, అశోక్ పాల్గొన్నారు.

కరాటే పోటీలో ప్రతిభ

మక్తల్: జాతీయస్థాయి కరాటే పోటీలో మక్తల్‌కు చెందిన విద్యార్థులు బంగారు పథకాలను సాధించినట్లు కరాటే మాస్టర్ సలాబిన్ ఉమర్ సోమవారం విలేకరులకు తెలియజేశారు. ఈ నెల 4న విశాఖపట్నంలో నిర్వహించిన జాతీయస్థాయి కరాటే పోటీలో పతకాలను సాధించినట్లు తెలిపారు. కార్యక్రమంలో నరేంద్ర అమరసాని చేతుల మీద అందుకోవడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎండీ సలీం, కరాటే మాస్టర్ అశోక్, ధర్మ, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం



మక్తల్: పట్టణంలో పడమటి ఆంజనేయస్వామి ఆలయం వద్ద సభ్యులు లయన్ నాగరాజు సహకారంతో ఆయన కూమారుడు యశ్వంత్ జన్మదినం సందర్భంగా ఆలయంలో దాదాపు 300 మందికి అన్నదానం చేశారు. కార్యదర్శి శ్రావణ్‌కుమార్‌రెడ్డి, అంజన్‌ప్రసాద్, కో–శాధికారి కోళ్ల వెంకటేష్, సిద్దలింగప్ప, చంద్రశేఖర్, రవికుమార్, నాగరాజు, పాల్గొన్నారు.

హరేరామ, హరే కృష్ణ భజన ప్రారంభం

మద్దూరు: శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని నీలకంఠస్వామి దేవాలయం భక్తులు హరేరామ, హరేకృష్ణ భజనను సోమవారం ప్రారంభించారు. తెల్లవారు జామున 4గంటలకు నీలకంఠస్వామి ఆలయం నుంచి దాదాపు 35మంది భక్తులు హరేరామ, హరేకృష్ణ నామ జపం చేస్తూ పట్టణంలోని అన్ని ఆలయాలను దర్శించుకుంటారు. ఈ నెలరోజులపాటు ఈ భజనతో మేల్కొపు కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. భక్తులు చంద్రశేఖర్, మహాదేవ్, బాలరాజ్, నీలి రాములు పాల్గొన్నారు.



మరికల్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు



మాగనూర్‌లో..



లంకాల్‌లో ..



జాజాపూర్‌లో

పచ్చదనంతో పర్యావరణ పరిరక్షణ



జక్లేర్‌లో మొక్కలు నాటుతున్న అడిషనల్ కలెక్టర్ మయాంక్ మిత్తల్

మక్తల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛదనం- పచ్చదనంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అడిషనల్ కలెక్టర్ మయాంక్ మిత్తల్ అన్నారు. ఐదురోజుల పాటు సాగే ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులతోపాటు విద్యార్థులు, ప్రజలు అధికసంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటడంతో పర్యావరణాన్ని కాపాడుకోవచ్చు అన్నారు. సోమవారం మండలంలోని పట్టణంతోపాటు ఆయా గ్రామాల్లో కొనసాగుతున్న స్వచ్ఛదనం -పచ్చదనం కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. మండలం జక్లేర్‌లో జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామాల్లో స్వచ్ఛదనంతోపాటు విరివిగా మొక్కలు నాటి పచ్చదనం పెంచాలనే ఉద్దేశంతో ఐదురోజుల పాటు ఈ కార్యక్రమం చేపడుతుందన్నారు. అనంతరం ఆయన మొక్కలు నాటి నీరుపోశారు. అలాగే గుడిగండ్లలో మండల ప్రత్యేక నోడల్ అధికారి జాన్‌సుధాకర్‌తో కలిసి మొక్కలను నాటారు. గ్రామాల్లో నోడల్ అధికారులు నాగశివ, మిథిన్‌చక్రవర్తి, శివకుమార్, విజయ్, మల్లేశ్వరి, మహేశ్వరి, సరోజిని మట్టి, వెంకటేష్, కమిషనర్ భోగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

కృష్ణా: మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ ఆవరణలో సోమవారం శిక్షణ కలెక్టర్ గరిమానరు స్థానిక ఏఎస్ఐ కతలప్పతో కలిసి మొక్కలు నాటారు. ఈ మేరకు.. ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో కూడా చేపట్టాలని సూచించారు. అదేవిధంగా స్థానిక తహసీల్దార్ దయాకర్‌రెడ్డితో కలిసి గ్రామంలో పురవీధుల గుండా విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జానయ్య, ఫీల్డ్‌అసిస్టెంట్ రియాజ్, ఏపీఎం బస్వరాజ్, పోలీస్ సిబ్బంది శ్రీనివాస్‌రెడ్డి, తేజ, ఇబ్రహీం పాల్గొన్నారు.

నారాయణపేట: స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంలో భాగంగా సోమవారం స్థానిక రూరల్ పోలీస్‌స్టేషన్‌లో చుట్టూ పిచ్చి మొక్కలు, చెత్తను పోలీసులు, సిబ్బంది పరిశుభ్రపరిచారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ బాలయ్య మాట్లాడుతూ.. ప్రజలు తమ ఇళ్ల చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని డ్రెయినేజీ పిచ్చిమొక్కలు లేకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. హెడ్ కానిస్టేబుల్ వెంకటేష్, అశోక్ కుమార్, ప్రదీప్‌కుమార్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

నారాయణపేట రూరల్: స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని ఆయాగ్రామాల్లో ర్యాలీలు నిర్వహించారు. ఈ మేరకు.. గ్రామ ప్రత్యేక అధికారులు పాల్గొని విద్యార్థులతో కలిసి నినాదాలు చేయిస్తూ పరిశుభ్రత చర్యల వల్ల కలిగే లాభాలను వివరించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీఓ బాలాజీ, మండల ప్రత్యేక అధికారి రంగారావు, ఏపీఓ ప్రవీణ్, గ్రామాల ప్రత్యేక అధికారులు ధర్మరాజు, ప్రణీత, డాక్టర్ చందన, ఏఎస్ఐ బాలయ్య, హెడ్‌కానిస్టేబుల్ వెంకటేష్, పంచాయతీ కార్యదర్శులు సుమలత, నాయకులు, టీచర్లు పాల్గొన్నారు.

కోస్గి: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పచ్చదనం.. స్వచ్ఛదనంలో అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని పచ్చదనం పెంచుతూ పరిశుభ్రతను పాటించాలని మున్సిపల్ కమిషనర్ శశిధర్, చైర్‌పర్సన్ అన్నపూర్ణ సూచించారు. ఈ మేరకు సోమవా రం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. పలు పాఠశాలలో పుర సిబ్బంది, అధికారులు, కౌన్సిలర్లతో కలిసి చెత్తసేకరణ, పిచ్చి మొక్కల తొలగింపు చేపట్టారు. పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

మరికల్: ప్లాస్టిక్‌ను నివారించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన స్వచ్ఛదనం పచ్చదనంపై సోమ వారం మండలంలోని అధికారులు ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయం నుంచి ప్రధాన వీధుల గుండా విద్యార్థుల స్వచ్ఛ, పచ్చదనంపై ర్యాలీ సాగింది. అనంతరం చౌరస్తాలో ప్లాస్టిక్ నివారణపై అవగాహన కల్పించారు. ఎంపీడీఓ పావని, ప్రత్యేక అధికారి నరేందర్, కార్యదర్శి శ్యాంసుందర్‌రెడ్డి, సూర్యమోహన్, రాజేష్, ఆనంద్ కుమార్, రామకృష్ణ, మల్లయ్య, కృష్ణయ్య, రామకృష్ణారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

నర్వ: స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం ద్వారా మొక్కలు విరివిగా నాటి గ్రామాలన్ని పచ్చదనంతో పరిడవిల్లాలని ఎంపీడీఓ శ్రీనివాసులు అన్నారు. సోమవారం మండలంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఈ నేపథ్యంలో గ్రామస్తులతో మాట్లాడారు. అలాగే లంకాల్‌లో విద్యార్థులచే అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఇంటికి మొక్కలను అందిస్తామన్నారు. ఎంపీఓ సుదర్శన్, ఆయా గ్రామాల విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

ధన్వాడ: స్వచ్ఛనం- పచ్చదనం కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా ప్రజలు భాగస్వాములై పరిశుభ్రతను కాపాడాలని ఎంపీడీఓ సాయిప్రకాష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమంలో పాల్గొని ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. అనంతరం మొక్కలు నాటి నీరు పో శారు. తహసీల్దార్ సింధుజా, సింగిల్ విండో అధ్యక్షు డు వెంకట్రామ్‌రెడ్డి, నిరంజన్ రెడ్డి, ఏపీఓ మాధవ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌రావు, హెచ్ఎం నర్సింహాచారి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మాగనూర్: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మండలంలోని పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ మేరకు.. మండల ప్రత్యేక అధికారి అబ్దుల్ ఖలీల్ మాట్లాడుతూ.. తడి చెత్త - పొడిచెత్త నివారణకు తగిన చర్యలు, ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని గ్రామస్తులకు వివరించారు. ఇన్‌చార్జి ఎంపీఓ విజయలక్ష్మి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్, మాజీ సర్పంచ్ రాజు, వాకిటి శ్రీనివాసులు, ఏపీఎం వనితకుమారి, ఏఎస్ఎం సుధారాణి, జీహెచ్ఎం మురళీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

మద్దూరు: స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంపై మండలంలోని గ్రామాల్లో విద్యార్థులు, ఆశ, అంగన్‌వాడీలచే ర్యాలీ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ మేరకు.. భూనీడ్‌లో ఇన్‌చార్జి ఎంపీడీఓ రామన్న పాల్గొన్నారు. కొత్తపల్లిలో పాఠశాల ఆవరణలో అధికారులు స్వచ్ఛదనం కార్యక్రమం చేపట్టి పాఠశాల ఆవరణను శుభ్రం చేశారు.



పేటలో పోలీస్‌స్టేషన్ వద్ద చెత్తను తొలగిస్తున్న సిబ్బంది



మీర్జాపూర్‌లో అవగాహన కల్పిస్తున్న అధికారులు



కృష్ణాలో పోలీస్‌స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటుతున్న శిక్షణ కలెక్టర్



ధన్వాడలో మొక్కలు నాటుతున్న తహసీల్దార్ సింధుజా, గ్రామస్తులు



భూనీడ్‌లో..

క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యం



విద్యార్థులతో విశ్రాంత పీఈటీ గోపాలం, ఉపాధ్యాయులు

నర్వ: చదువుతోపాటు క్రీడల్లో విద్యార్థులు చురుగ్గా పాల్గొంటే ఆరోగ్యంతోపాటు విజ్ఞాన్ని కలిగి ఉంటారని జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, విశ్రాంత పీఈటీ బి. గోపాలం అన్నారు. రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లారెడ్డి, కార్యదర్శి విజయ్‌కాంతారావు ఆదేశాలమేరకు మండలంలోని ఉన్నత పాఠశాల విద్యార్థులకు సైక్లింగ్ పోటీలు నిర్వహించారు. ఈ మేరకు.. ఈ పోటీలను విద్యార్థులను ప్రోత్సాహించేందుకు తన సొంత ఖర్చులతో నిర్వహిస్తున్నట్లు గోపాలం తెలిపారు. ఈ పోటీలో గెలుపొందిన వారిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేస్తామన్నారు. పోటీలకు ఎంపికైన వారిలో అశ్విని, శిరీష, నరేష్, నవీన్ కురుమయ్య ఉన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. జీహెచ్ఎం రామకృష్ణ, ఏఎస్ఐ మన్యం, పీడీ విష్ణు, స్వరూప, ఉపాధ్యాయులు మల్లేష్, ప్రకాష్, శ్రీశైలం, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి జావెలిన్ త్రోకు ఎంపిక



రాష్ట్ర స్థాయిలో పోటీలకు ఎంపికైన విద్యార్థులు

మద్దూరు: రాష్ట్రస్థాయి జావెలిన్‌త్రోకు మద్దూరు బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు వెంకటప్ప సోమవారం తెలిపారు. ఈ నెల 2న జిల్లా స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి పోటీలో అండర్ 16 విభాగంలో పాఠశాలకు చెందిన పదోతరగతి విద్యార్థి మహేష్ ఎంపికైనట్లు తెలిపారు. అలాగే అండర్ 14 విభాగంతో వంద మీటర్ల పరుగులో ఇదేపాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి శివ ఎంపిక అయ్యారని తెలిపారు. వీరు ఈ నెల 7న హైదరాబాద్‌లో జరిగే సరూర్‌నగర్ స్టేడియంలో జరిగే పోటీలో పాల్గొనున్నట్లు తెలిపారు.

పౌష్టికాహారాన్ని అందించాలి



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఏబీవీపీ నాయకులు

నారాయణపేట రూరల్: ప్రభుత్వ పాఠశాలలో పౌష్టికాహారాన్ని అందించాలని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ నరేష్ డిమాండ్ చేశారు. పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని సోమవారం వారు పరిశీలించారు. గత రెండు నెలలుగా గుడ్డు అందడంలేదని, పోషక విలువలతో కూడిన భోజనం వడ్డించడం లేదని విమర్శించారు. ప్రిన్సిపాల్, మిడ్ డే మీల్స్ ఇన్‌చార్జిలు దృష్టిసారించాలని కోరారు.అనంతరం వివిధ పాఠశాలలో భోజనం అమలు జరుగుతున్న వివరాలను డీఈఓకు అందించారు. కార్యక్రమంలో చరణ్‌రెడ్డి, వెంకటేష్, సతీష్, మణికంఠ, అభిరాం, కల్యాణ్, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తాచాటాలి



నియమక పత్రాలను అందజేస్తున్న జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్

మరికల్: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అధిక స్థానాలను కైవసం చేసుకోవడం కోసం పార్టీ కార్యకర్తలు పనిచేస్తున్నారని బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు లంకల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. సోమవారం మండలంలోని ఏర్పాటుచేసిన సమావేశంలో నూతన బీజేపీ జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడిగా మరికల్‌కు చెందిన శెట్టి మహేష్‌ను, సోసల్ మీడియా ఇన్‌చార్జిగా కర్లి నిఖిల్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు.. వారికి జిల్లా అధ్యక్షులు నియామక పత్రాలను అందజేశారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రతి గ్రామాల్లో ఓబీసీ మోర్చా కమిటీలు వేసి గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతం చేస్తామన్నారు. మండల అధ్యక్షుడు సురేందర్‌గౌడ్, భాస్కర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, రాజేష్, నరేష్‌గౌడ్, రమేష్, మోహన్‌రెడ్డి, మహేష్ పాల్గొన్నారు.

మాగనూర్: రాబోయే స్థానిక సంస్థ ఎన్నికలో సత్తా చాటాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బి. కొండయ్య అన్నారు. సోమవారం స్థానిక శ్రీ లక్ష్మినర్సిహస్వామి ఆలయ ఆవరణలో నిర్వహించిన మండల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.. కార్యక్రమంలో నాయకులు రవికుమార్, కనకరాజు, కర్నెస్వామి, సోముశేఖర్‌గౌడ్, విద్యాసాగర్, మల్లేష్, శ్యామలమ్మ, జయానంద్‌రెడ్డి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు షీటీంపై అవగాహన



మాగనూర్: మండల పరిధిలోని వడ్వాట్‌లో జెడ్పీ పరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థులకు సమాజంలో ఆడపిల్లలపై జరుగుతున్న అఘాయిత్యలపై షీటీం పోలీసులు అవగాహన కల్పించారు.. ఈ మేరకు.. షీటీం పోలీసులు బాలరాజు మాట్లాడుతూ.. మహిళలు, విద్యార్థుల రక్షణ, భద్రత కొరకు షీటీం పనిచేస్తుందన్నారు. సైబర్ నేరానికి గురైతే 1930 కి సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో సమీనా, చెన్నయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పోలీసులను ఆశ్రయించిన ప్రేమజంట

నారాయణపేట రూరల్: ఓ ప్రేమజంట పెళ్లి చేసుకుని పోలీసులను ఆశ్రయించారు. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని జాజాపూర్ గ్రామానికి చెందిన అంబిక హైదరాబాద్‌లో ఉంటుంది. అక్కడే ఫొటోగ్రాఫర్‌గా పనిచేస్తున్న కర్నూలు జిల్లాకు చెందిన పవన్‌కుమార్‌తో పరిచయమైంది. కొద్ది రోజులుగా ప్రేమించుకుంటున్న వీరు వివాహం చేసుకుని సోమవారం రూరల్ పోలీస్‌స్టేషన్‌కు వచ్చి పోలీసులను ఆశ్రయించారు. వీరికి మైనార్టీ తీరడంతో సర్టిఫికెట్లను పరిశీలించి కుటుంబ సభ్యులను పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు. అనంతరం పీఎస్ లోనే ఇరువురు దండలు మార్చుకున్నారు.

రైతుల హర్షం

మరికల్: పదిరోజులుగా తీలేర్ పంపుహౌస్ నుంచి లింక్ కెనల్ ద్వారా చెరువుల్లోకి రావాల్సిన నీరు వృథాగా పోతున్న విషయాన్ని రైతులు ఇరిగేషన్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సోమవారం రైతులు ఈ విషయాన్ని కాంగ్రెస్ మండల నాయకులు సూర్యమోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఆయన పార్టీ నాయకులతో కలిసి జేసీబీ పొక్లేన్ సాయంతో అడ్డకట్ట వేసి నీటిని పెద్ద చెరువుల్లోకి మళ్లించారు. దీంతో ఆయకట్టు రైతులు, గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వీరన్న, రామకృష్ణ, రఘు, ఆంజనేయులు, రామకృష్ణారెడ్డి, చెన్నయ్య, బాల్‌రెడ్డి, సత్యన్న, జయసింహారెడ్డి పాల్గొన్నారు.

పీఆర్టీయూ జిల్లా గౌరవ అధ్యక్షుడిగా తిరుపతి

మాగనూర్: మండల పరిధిలోని ఎంపీపీఎస్ అడవి సత్యారంలో ఎల్ఎఫ్‌హెచ్ఎంగా విధులు నిర్వహిస్తున్న తిరుపతి పీఆర్టీయూ జిల్లా గౌరవ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. సోమవారం మండల పరిధిలోని నేరడగం జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో పీఆర్టీయూ సంఘం నాయకులు నర్సింహారెడ్డి, నరేందర్, తిమ్మన్న, బలరాం, శ్రీనివాసు, గోవర్ధన్, దీప, డేవిస్, శంకరాచార్యులు, మురళీధర్‌రెడ్డి, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కృష్ణానది పరిశీలన



కృష్ణా: మండలంలోని ముడుమాల్‌లో కృష్ణానదిని సోమవారం ఎంపీడీఓ జానయ్య తన సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ మేరుకు.. నీటి ఉధృతి విషయాన్ని ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియపరుస్తూ తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శికి ఆదేశించారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సమావేశం ఏర్పాటుచేసి గ్రామ అభివృద్ధికి జరుగుతున్న పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ చక్రపాణి, పంచాయతీ కార్యదర్శి, వీఆర్ఏలు ఉన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ



మక్తల్: పట్టణంలోని మున్సిపల్ పరిధిలో చందపూర్‌కు చెందిన శ్రీనివాసులు కూతురు అనారోగ్యంతో బాధపడుతుండటంతో రూ. 22వేలు సీఎం సహాయనిధి నుంచి మంజూరైన చెక్కును సోమవారం పట్టణంలోని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి చేతుల మీదుగా బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో చందపూర్ వెంకట్‌రాములు, కట్టసురేష్, కావలి తాయప్ప పాల్గొన్నారు.

ఆలయ పున:నిర్మాణానికి విరాళం



విరాళం అందిస్తున్న నిర్వాహకులు

మక్తల్: పట్టణంలో శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ పున:నిర్మాణానికి దాతలు కృష్ణజీరావు కుమారుడు డాక్టర్ రాంమాదవ్ దంపతుల వారి కుటుంబసభ్యుల సహకారంతో ఆనంద్ ప్రభాత్ సోమవారం ఆలయ కమిటీకి విరాళంగా రూ. 5లక్షలు అందజేశారు. అనంతరం ఆయనను పలువురు అభినందించారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీరాం, కావలి శ్రీహరి, ఆంజనేయులు, సురేష్, కర్నిగోపి, జయకృష్ణ, తిరుపతి, నర్సింహులు పాల్గొన్నారు.

తల్లి పాలే బిడ్డకు శ్రేయస్కరం



ఎక్లాస్‌పూర్‌లో తల్లిపాల అవశ్యకతపై వివరిస్తున్న అంగన్‌వాడీ టీచర్



మాగనూర్‌లో..

నారాయణపేట రూరల్: మండలంలోని ఎక్లాస్‌పూర్‌లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను సోమవారం నిర్వహించారు.ఈ మేరకు.. గ్రామ పెద్దలు హాజరై మాట్లాడారు. పుట్టిన బిడ్డకు గంటలోపు తప్పకుండా ముర్రుపాలు అందించాలని, అవి ఎంతో శ్రేష్ఠమైనవని అన్నారు. మాజీ ఎంపీటీసీ రాంరెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ ఇందిరమ్మ, అంగన్‌వాడీ టీచర్ సువర్ణ, బాలింతలు, మహిళలు పాల్గొన్నారు.

మాగనూర్: పుట్టిన పిల్లలకు తల్లిపాలే ఆరోగ్యాన్ని స్తాయని అంగన్‌వాడీ టీచర్ తులసి అన్నారు. సోమవారం తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మండలంలోని అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణి, బాలింతలకు తల్లిపాల అవశ్యకతపై వారికి వివరించారు. ఈ సందర్భగా వారు మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ పోషకాలు ఉండే ఆహారాన్ని తీసుకోవడం తోపాటు పుట్టిన బిడ్డకు ముర్రుపాలు పట్టించి వారి ఆరోగ్యాన్ని కాపాడాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్‌లు, కిషోర బాలికలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

మండలంలో చిరుతపులి సంచారం

మద్దూరు: ఆరు నెలలుగా మండలంలోని చిరుత పులుల సంచారం భయాందోళకు గురిచేస్తున్నాయి. ఆదివారం రాత్రి అప్పిరెడ్డిపల్లి శివారులోని అచ్చమోళ్ల హన్మంతు పొలం వద్ద సంచరిస్తున్న క్రమంలో కొంతమంది గ్రామస్తులు చూశారు. అప్పిరెడ్డిపల్లి, అచ్చంపల్లి, ఎర్రగుంటతాండా, భూనీడ్ గ్రామాల ప్రజలు చిరుత సంచారంతో రాత్రయిందంటే బయటకు వెళ్లేందుకు భయపడుతున్నారు. చిరుత సంచారం జరుగుతున్నట్లు గ్రామస్తులు అటవిశాఖాధికారులకు సమాచారమివ్వడంతో సోమవారం ఫారెస్ట్ అధికారి లక్ష్మణ్‌నాయక్ అక్కడి వెళ్లి పరిశీలించారు.

గత ఆరు నెలలుగా..

మండలంలో గత ఆరు నెలలుగా చిరుత సంచారం జరుగుతుంది. మండలంలో దాదాపు 4 చిరుత పులులు సంచరిస్తున్నట్లు మండల ప్రజలు తెలుపుతున్నారు. అధికారులు నిర్ధిష్టమైన ప్రణాళికతో వాటిని పట్టుకునే ప్రయత్నం చేయడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. బోన్లు ఏర్పాటుచేసి వదిలేశారు. వాటి పాదముద్రల ఆధారంగా వాటిని పట్టుకోవడానికి ప్రయత్నాలు చేయడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి.